ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.03.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ధన్ ధాన్య కృషి యోజన ద్వారా 100 జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి కృషి చేస్తున్నామని మోదీ తెలిపారు.
2. ఎపిక్ నంబర్ డూప్లికేషన్ అనేది నకిలీ ఓటర్లను సూచించదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.
3. వేవ్స్ వేదికగా క్రియేట్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నిర్వహిస్తున్న కమ్యూనిటి రేడియో కంటెంట్ పోటీకి ఇంత వరకు 24 ఎంట్రీలు అందాయి.
4. ఐసిసి ఛాంపియన్ షిప్ ట్రోఫిలో భారత్, న్యూజీలాండ్ మ్యాచ్ ఈ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**PM GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు రోజుల గుజరాత్ పర్యటన నిమిత్తమై నిన్న సాయంత్రం జాంనగర్ చేరుకున్నారు. రెండు రోజుల పాటు మోదీ వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రధానమంత్రి ఈరోజు జాంనగర్లోని వనతార జంతు సంరక్షణ కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సోమనాథ్ దేవాలయాన్ని దర్శించి పూజలు నిర్వహిస్తారు. తదుపరి ససన్ చేరుకుని సోమనాథ్ ట్రస్ట్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. రేపు ఉదయం నరేంద్రమోదీ గిర్ జాతీయ పార్క్ లో సఫారీ రైడ్ లో పాల్గొంటారు. అనంతరం ససన్ గిర్ లో జరిగే ఏడవ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

NSD

**PM MODI ON DHAN DHANYA YOJANA**

వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి అంశంపై నిన్న జరిగిన బడ్జెట్ సమర్పణ అనంతరం వెబినార్ లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యంగా భారత్ ముందుకు వెళ్తోందని , భారత అభివృద్ధిలో వ్యవసాయం ప్రధాన పాత్ర పోషిస్తోందని, అందుకే గ్రామాల సాధికారతకు, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని ఈ ప్రసంగంలో మోదీ అన్నారు. ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన **ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం** లో దేశంలో అతి తక్కువ వ్యవసాయ ఉత్పత్తి కలిగిన 100 జిల్లాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని నరేంద్రమోదీ తెలిపారు.

**సౌండ్ బైట్ ... నరేంద్రమోదీ**

NSD

**EPIC**

EPIC నంబర్ డూప్లికేషన్ ఉండటం అనేది డూప్లికేట్ లేదా నకిలీ ఓటర్లను సూచించదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. రెండు విభిన్న రాష్ట్రాల ఓటర్లకు ఒకే EPIC నంబర్ ఉండటం గురించి కొన్ని మీడియా నివేదికలు పేర్కొన్న నేపథ్యంలో , ఎన్నికలసంఘం ఈ విషయం తెలిపింది. కొందరు ఓటర్ల EPIC నంబర్లు ఒకేలా ఉండవచ్చేమో గానీ, వారి ఇతర వివరాలు, అందులో ముఖ్యంగా జనాభా వివరాలు , అసెంబ్లీ నియోజకవర్గం , ఓటింగ్ కేంద్రం పూర్తిగా భిన్నంగా ఉంటాయని వెల్లడించింది. ఏ ఓటరైనా తన రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల జాబితాలో నమోదు అయిన తన నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ కేంద్రంలో మాత్రమే ఓటు వేయగలరని , మరెక్కడా వేయలేరని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన కొందరు కొన్ని ఓటర్లకు ఒకే EPIC నంబర్ ఉండడం గతంలో అనుసరించిన వికేంద్రీకృత , మాన్యువల్ విధానాల కారణంగా జరిగిందని , అయితే, ఎన్నికల జాబితా డేటాబేస్ ను ERONET ప్లాట్‌ఫామ్‌కి మార్చిన తర్వాత ఈ సమస్యను పరిష్కరించారని ఎన్నికల సంఘం తెలిపింది.

NSD

**WAVES ఛాలెంజ్**

వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ – 'WAVES' వేదికగా, క్రియేట్ ఇండియా చాలెంజ్ లో భాగంగా నిర్వహిస్తున్న కమ్యూనిటీ రేడియో కంటెంట్ ఛాలెంజ్ కోసం ఇంత వరకు 24 ఎంట్రీలు అందాయి. వీటిలో 14 అంతర్జాతీయ ఎంట్రీలు కావటం గమనార్హం. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ , కమ్యూనిటీ రేడియో అసోసియేషన్ సహకారంతో , WAVES వేదికగా ఈ పోటీ నిర్వహిస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, స్థానికుల సమాచార సాధికారతలో కమ్యూనిటీ రేడియో చానళ్ళ పాత్రను చెబుతూ , కమ్యూనిటీ రేడియోల సృజనాత్మక, శక్తివంతమైన, విన్నూత్న సమాచారాన్ని తెలియచేయడం ఈ పోటీ ముఖ్యోద్దేశ్యం. మొత్తం మీడియా , వినోద రంగాలను సమన్వయం చేయటంతో పాటూ , అంతర్జాతీయ మీడియా వినోద రంగం దృష్టిని భారత్ వైపు ఆకర్షించటం కూడా ఈ పోటీ ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఏడాది మే 1 నుంచి 4 వరకు ముంబైలో జరుగనున్న వేవ్స్ అంతర్జాతీయ సదస్సు - బ్రాడ్‌కాస్టింగ్ అండ్ ఇన్ఫోటైన్‌మెంట్ విభాగం కింద కమ్యూనిటీ రేడియో కంటెంట్ ఛాలెంజ్ జరుగుతుంది. ప్రజారోగ్యం-సంరక్షణ , విద్యా అక్షరాస్యత, మహిళా, శిశు అభివృద్ధి-సామాజిక న్యాయం, వ్యవసాయం-గ్రామీణాభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ అనే అంశాలలో ఈ పోటీ జరుగుతోంది.

(MSL)

**VICE PRESIDENT:**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు తెలంగాణలోని ఐఐటిని సందర్శించి, అధ్యాపకులు, విద్యార్థులతో సంభాషిస్తారు. ధన్కడ్ పర్యటన సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వి. క్రాంతి అధికారులు, పోలీసులు, ఐఐటి హైదరాబాద్ శాఖ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

NSD

**PM RAMZAN**

దేశవ్యాప్తంగా పవిత్ర రంజాన్ మాసం ఈరోజు నుంచి ప్రారంభం అయింది. రంజాన్ మాసం అంతటా ప్రజలు "త్రావీహ్" అనే ప్రత్యేక రాత్రి ప్రార్థనలు చేస్తారు. ఈద్-ఉల్-ఫితర్ - ఉపవాస మాసం ముగింపులో జరుపుకుంటారు. గల్ఫ్ దేశాల్లో నిన్నటి నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముస్లీం లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర మాసం సమాజంలో శాంతిని , సామరస్యాన్ని పెంపొందిస్తుందని , భక్తికి, కృతజ్ఞతకి చిహ్నమని , దేశ ప్రజలకు కరుణ , దయ , సేవ ల విలువలను గుర్తు చేస్తుందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ సందేశంలో పేర్కొన్నారు.

NSD

**REV. UTTRAKHAND RESCUE**

ఉత్తరాఖండ్లోని చమొలి జిల్లాలోని మన గ్రామంలో మంచు చ రియలు విరిగిపడిన ఘటనలో 55 మంది చిక్కుకున్నారు. వీరిలో 51 మంది కార్మికులను రక్షించగా వారిలో నలుగురు మరణించారు. మిగిలిన నలుగురి కోసం ఘటనా స్థలంలో యుద్ధ ప్రాతిపదిక మీద గాలింపు చర్యలు చేపట్టామని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ ఆకాశవాణి ప్రతినిధికి తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... వినోద్ కుమార్**

గత శుక్రవారం మన లోని బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంపుకు - బద్రీనాధ్ కు మధ్య మంచు చరియలు విరిగిపడిన ఈ ఘటనలో 55 మంది కార్మికులు మంచులో కూరుకుపోయి న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం కురుస్తున్న మంచు కారణంగా ఔలి, హార్సిల్ కు వెళ్లాలనుకునే పర్యాటకులు తమ ప్రయాణాన్ని మూడు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కోరారు.

NSD

**CHAMPIONS TROPHY**

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈరోజు ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో , భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతుంది. గ్రూప్ A నుండి రెండు జట్లు ఇప్పటికే సెమీఫైనల్లో స్థానం సంపాదించాయి. విజేత జట్టు మంగళవారం జరిగే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది. ఓడిన జట్టు బుధవారం దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. కాగా, నిన్న రాత్రి కరాచీలో జరిగిన మ్యాచ్ లో ద క్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ 38.2 ఓవర్లలో కేవలం 179 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా లక్ష్యాన్ని కేవలం 29.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసి విజయం సాధించింది.

**NSD**

**BENGALURU OPEN – TENNIS**

బెంగుళూరు ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటిలలో పురుషుల డబుల్స్ విభాగంలో భారత టాప్ సీడ్ అనిరుద్ చంద్రశేఖర్, చైనీస్ తైపీ కి చెందిన రే హో జోడీ - ఆస్ట్రేలియా ఆటగాడు బ్లేక్ బేల్డన్, మాథ్యు క్రిస్టోఫర్ రోమియోస్ జోడిపై 6–2, 6–4 పాయింట్లతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆరవసారి ఈ జట్టు ATP ఛాలెంజర్ టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇప్పటి వరకు 9 సార్లు బెంగుళూరు ఓపెన్ టెన్నిస్ టోర్నీ నిర్వహించగా, అందులో ఏడుసార్లు భారత ప్లేయర్లు డబుల్స్ ఛాంపియన్స్ గా నిలిచారు.

NSD

## AMIT SHAH - DRUGS

దేశ వ్యాప్తంగా 12 రకాల కేసులలో బాటమ్ టు టాప్, టాప్ టు బాటమ్ వ్యూహం ద్వారా విచారణ చేసి 29 మాదకద్రవ్యాలు సరఫరా ముఠాలను కోర్టు శిక్షించిందని కేంద్ర హోం మంత్రి

అమిత్ షా అన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం డబ్బు కోసం యువతను ఇటువంటి మాదకద్రవ్యాలకు అలవాటు చేస్తున్న వారిని ఏ మాత్రం ఉపేక్షించబోదని సామాజిక మాధ్యమ పోస్ట్ లో అమిత్ షా పేర్కొన్నారు. భారతదేశాన్ని మాదకద్రవ్య రహిత దేశంగా మార్చడానికి అవసరమైన విచారణలు జరుపుతున్నామని అమిత్ షా తెలియజేశారు.

NSD

**PM GUJARAT:**

Prime Minister Narendra Modi arrived in Jamnagar yesterday evening on a three-day visit to Gujarat. Mr Modi will take part in several events over the next two days. A large number of people lined up along the roads as Mr Modi's motorcade made its way from the Jamnagar airport to the circuit house. The PM will visit Vantara animal rescue centre in Jamnagar today. He will then visit Somnath Temple and offer prayers to the Somnath Mahadev. The PM will then travel to Sasan and chair a meeting of Somnath Trust. Tomorrow morning, the PM will take a safari ride to Gir national park and chair the 7th meeting of the National Board for Wildlife (NBWL) at Sasan Gir.

**<><><>**

**'PM Dhan Dhaanya Krishi Yojana'**

Prime Minister Narendra Modi has said the government is moving ahead with the twin target of achieving growth of the agriculture sector and rural prosperity. Addressing a Post-Budget Webinar on Agriculture and Rural Prosperity virtually yesterday, Mr Modi said that India's resolve to move towards the goal of a developed India is very clear. He said, they are working together towards building an India where farmers become prosperous and empowered.

The Prime Minister said that the government has announced 'PM Dhan Dhaanya Krishi Yojana' in the Union Budget under which focus will be on the development of 100 districts with the lowest agricultural productivity in the country.

**[S/B -PM MODI ON DHAN DHANYA YOJANA - 28 SECS ]**

**<><><>**

**UTTARAKHAND**

In Uttarakhand, 51 workers have been pulled out of snow from the site of an avalanche-hit BRO camp in Mana village in Chamoli district,

but four of them succumbed to their injuries during treatment yesterday. The search operation for the remaining four workers continued at the avalanche site. Talking to Akashvani News this morning, Disaster Management Secretary of Uttarakhand, Vinod Kumar Suman said that the search operation is being carried out on war footing to trace the remaining 4 workers trapped under the snow.

**<><><>**

**RAMAZAN**

The fasting month of Ramazan has begun across the country from today. The worshippers thronged mosques last night, to offer special night prayers called "Traweeh", which will continue throughout the month. Ramazan is the ninth month of Islamic calender and Eid-ul-Fitr is celebrated at the culmination of this month. In Gulf countries, today is second day of holy month of Ramazan.

**<><><>**

Prime Minister Narendra Modi today greeted the citizens on the occasion of the beginning of the blessed month of Ramzan. In a social media post, Mr. Modi wished that the sacred month bring peace and harmony in the society. The Prime Minister asserted that the holy month of Ramzan epitomizes reflection, gratitude, and devotion and also reminds the countrymen of the values of compassion, kindness, and service.

**SHUKLA::JAIRAJ MP-I 02.03.2024**

**TELANGANA - VICE PRESIDENT**

Vice President Jagdeep Dhankhar will be interacting with students and faculty of the Indian Institute of Technology-Hyderabad today in Telangana. Sangareddy District Collector V. Kranthi reviewed the arrangements made for his visit with the officials, police and staff of IIT-Hyderabad. Meanwhile, the Cyberabad Commissionerate has prohibited flying of aerial vehicles, including remotely controlled drones, para-gliders and micro-light aircraft over Rajiv Gandhi International Airport (RGIA) and Shamshabad area today.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0642**

**TRIPTI DP I 2.3.25**

**AMIT SHAH - DRUGS**

Home Minister Amit Shah today said that 29 drug traffickers have been convicted by the court in 12 different cases across India as a result of foolproof investigation with a bottom-to-top and top-to-bottom strategy. In a social media post, Mr Shah said the Narendra Modi government is unsparing in punishing drug traffickers who drag youth into addiction for money. He pledged to continue combating the drug menace with meticulous investigations to build a drug-free Bharat.

**<><> Suparna/1133**

**TRIPTI DP I 02.03.2025**

**EC EPIC**

Election Commission has clarified that duplication in EPIC number does not imply duplicate or fake voters. The Commission said this in a statement following certain media reports flagging the issue of electors of two different states having identical EPIC numbers. The Commission clarified that while EPIC numbers of some of the electors may be identical, the other details including demographic details, Assembly Constituency and polling booth are different for the electors with the same EPIC number. It said, any elector can cast a vote only at their designated polling station in their respective Constituency in their State or UT where they are enrolled in the electoral roll and nowhere else.

EC said, the allotment of identical EPIC number to some electors from different States and UTs was due to a decentralized and manual mechanism being followed prior to shifting of the electoral roll database to the ERONET platform. This resulted in certain State and UT CEO offices using the same EPIC alphanumeric series and leaving a scope for the possibility of duplicate EPIC numbers being allotted to electors in different Assembly Constituencies in different States and UTs. The Commission further stated that to allay any apprehensions, it has decided to ensure allotment of unique EPIC number to registered electors. Any case of duplicate EPIC number will be rectified by allotting a unique EPIC number. The ERONET 2.0 platform will be updated to aid and assist in this process.

<><>Suparna/1132